### నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాల్వంచ, జూన్ 18: సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా బుధవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏడీఈ లక్ష్మణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాల్వంచ, సీతారాంపట్నం సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు బుధవారం ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు సరఫరాలో అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

### గిరిజన సంక్షేమశాఖ ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలి

చంద్రుగొండ, జూన్ 18: గిరిజన సంక్షేమశాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల బదిలీలను వెంటనే చేపట్టాలని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ ఉపాధ్యాయ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నూనావత్ శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉన్నతాధికారుల వైఖరికి నిరసనగా మంగళవారం నుంచి ఉపాధాయులు దశలవారీగా ఆందోళన బాటపట్టడం జరుగుతుందని తెలిపారు. సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు ఇస్లావత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

### కలెక్టర్‌ను కలిసిన టీఎన్‌జీవోలు

కొత్తగూడెం అర్బన్, జూన్ 18: నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన జితేష్ వి పాటిల్‌ను టీఎన్‌జీవోలు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అమరనేని రామారావు, కార్యదర్శి సాయిభార్గవ్ చైతన్య, కేంద్ర సంఘం కార్యదర్శి వీరబాబు, కోశాధికారి సోమయ్య, జాయింట్ సెక్రటరీ ఉష, ఉషారాణి, జానిమియా రాజు, హెచ్‌డబ్ల్యూవో నరసింహారావు, రాంబాబు, కబీర్, పవన్, రామస్వామి ఉన్నారు.

### ఎమ్మెల్యే పాయంను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

భద్రాచలం, జూన్ 18: పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తల్లి పాయం రాములమ్మ (70) సోమవారం మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న భద్రాచలం బీఆర్ఎస్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, ఆకోజు సునీల్ కుమార్ మంగళవారం మణుగూరులోని పాయం వెంకటేశ్వర్లు స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించి, తమ సంతాపాన్ని తెలిపారు. వారి వెంట అయినాల రామకృష్ణ, అక్కి నర్సింహారావు, వింజం నాగసాయి తదితరులున్నారు.

### ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

లక్ష్మీదేవిపల్లి, జూన్ 18: ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఇందిరానగర్‌కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జరిగిన బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. హెచ్‌ఎం మేకల జ్యోతిరాణి, ఎంఈవో జుంకీలాల్, టీచర్ శౌరి ఇన్నయ్య, నాగరాజు, ప్రమీల, కార్యదర్శి వెంకటయ్య, లగడపాటి రమేష్‌చంద్, నూరి మెహరున్నీసా, ఖాసీం, లోగాని శ్రీనివాస్, భవిత టీచర్ జానకీ, స్వప్న, కల్యాణి పాల్గొన్నారు.

### బాలికను కిడ్నాప్, హత్య చేసిన వారిని శిక్షించాలి

చుంచుపల్లి, జూన్ 18: బాలికను కిడ్నాప్ చేసి హత్య చేసి కిరాతకులను కఠినంగా శిక్షించాలని ఏజెన్సీ పరిరక్షణ కమిటీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా రవినాయక్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని మియాపూర్ పరిధిలో నివాసం ఉంటున్న మహబూబాబాద్ జిల్లాకు చెందిన 12 సంవత్సరాల చిన్నారి జూన్ 7న అదృశ్యమైందని, ఆ బాలిక కొద్ది రోజుల తర్వాత చెత్త కుప్పలో శవమై కనిపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది దుండగులు చిన్నారిని కిడ్నాప్ చేసి లైంగికదాడి చేసి హత్య చేశారని, పోలీసుల నిర్లక్ష్యం వల్లనే దుండగులు తప్పించుకొని తిరుగుతున్నారని, వెంటనే వారిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని అన్నారు.

### కేంద్రం నిర్లక్ష్యంతోనే నీట్ పేపర్ లీకేజీ

ఇల్లెందు రూరల్, జూన్ 18: కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కారణంగానే నీట్ పేపర్ లీకేజీ జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బయ్యా అభిమన్యు ఆరోపించారు. మంగళవారం ఈ మేరకు ఆయన విలేకర్లతో మాట్లాడారు. నీట్ పేపర్ లీకేజీ కారణంగా దేశంలో వైద్య విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందన్నారు. ఉన్నత స్థాయి విచారణ జరిపించి లీకేజీ వెనుక ఎవరున్నా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### ఎర్రవాగు ప్రాజెక్ట్ శిఖం భూములను కాపాడండి

జూలూరుపాడు, జూన్ 18: మండలంలోని కాకర్ల గ్రామ సమీపంలోని ఎర్రవాగు ప్రాజెక్ట్ శిఖం భూమి ఆక్రమణకు గురవుతుందని సరిహద్దులను గుర్తించి ప్రభుత్వ భూమిని కాపాడాలని గోరు బంజారా పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ తహసీల్దార్ స్వాతి బిందుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు.

### నులిపురుగుల నివారణ మాత్రలను వేయించాలి

అన్నపురెడ్డిపల్లి, జూన్ 18: 1 నుంచి 19 ఏండ్ల లోపు చిన్నారులకు తప్పకుండా నులి పురుగుల నివారణ మాత్రలను వేయించాలని వైద్యాధికారి ప్రియాంక అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎర్రగుంట ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ నెల 20 తేదీన జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా చిన్నారులకు నులి పురుగుల నివారణకు మాత్రలను పంపిణీ చేస్తున్నామని, చిన్నారులకు తప్పనిసరిగా మాత్రలను వేయించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★I, **MOHAMMED MOKARAM JAVEED,** S/o. MOHAMMAD MADHAR BAKASH CHANGED MY NAME AS **MOHAMMED MUKARAM JAVEED,** S/o. MOHAMMAD MADHAR BAKASH R/o. H.No. 4-45/1A, Laxmidevipalll, Bhadradri Kothagudem Dist-507101. For all purpose.
KMM

★I, **GOUSIA SULTANA,** W/o. MOHAMMAD MADHAR BAKASH CHANGED MY NAME AS **ROKHSANA BEGUM,** W/o. MOHAMMAD MADHAR BAKASH, R/o. H.No. 4-45/1A, Palakendram, Kothagudem Colls, Kothagudem, Bhadradri Kothagudem Dist- 507101. For all purpose.
KMM

అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed., B.Ed., B.P.Ed., MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. *4 నెలల్లో పరీక్షలు. 8866977112, 339.
NT-333727

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

# ఎఫ్‌పీవోల బలోపేతంతో ప్రయోజనాలు

### ఎఫ్‌పీవోల డైరెక్టర్ల శిక్షణలో శిక్షకుడు నవీన్



ఎఫ్‌పీవోల డైరెక్టర్ల సమావేశం

దమ్మపేట, జూన్ 18: ఎఫ్‌పీవో (ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్) బలోపేతంతో రైతులకు విస్తృత ప్రయోజనాలు కలుగుతాయని శిక్షకుడు నవీన్ అన్నారు. దమ్మపేటలోని మల్లారం రైతువేదికలో ఐదు ఎఫ్‌పీవోల డైరెక్టర్లకు జరిగిన ఒక రోజు శిక్షణలో ఆయన మాట్లాడారు. ఎఫ్‌పీవోలు రైతులకు సేవలందించేందుకు నాబార్డు, నాఫెడ్‌లు చేయూతనిస్తాయని నవీన్ వివరించారు. అశ్వారావుపేట ఆయిల్‌పామ్ ఎఫ్‌పీవో ప్రతినిధులు రైతులకు కస్టమ్ హైరింగ్ కేంద్రాలు అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించినట్లు తెలిపారు. వీటి ద్వారా యంత్ర పరికరాలు రైతులకు సమకూర్చాలని నిర్ణయించామన్నారు. ఆయిఫామ్‌ను రైతులు ఉత్పత్తి చేసి కంపనీలకు సరఫరా చేసే ప్రక్రియలో ఎఫ్‌పీలను భాగస్వాములను చేయాలని ఐదు ఎఫ్‌పీవోల డైరెక్టర్లు ఏకాభిప్రాయంతో కోరారు. దీనికి సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేస్తామని నవీన్ యాక్సెస్ ప్రతినిధి సుబ్బారావు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు పుల్లయ్య, తుంబూరు ఉమామహేశ్వర రెడ్డి, కొయ్యల అచ్యుతరావు, మద్దినేని వెంకట్, చెలికాని సూరిబాబు, తుమ్మా రాంబాబు, నాగేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, సీఈవోలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందని ద్రాక్షలా వైద్యం


మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు

భద్రాచలం, జూన్ 18: భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలను 200పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసినా, సరిపడా వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, వైద్య పరికరాలు అందుబాటులో లేక పోవడంతో పేదలకు అందని ద్రాక్షలా వైద్యం ఉందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం భద్రాచలంలో జరిగిన సీపీఎం పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైనందున ఏజెన్సీలో విష జ్వరాలు, అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ముందస్తుగా వైద్య సదుపాయాలు మెరుగు పరచాలని ఆయన డిమాండ్ చేశారు. నాలుగు రాష్ట్రాలకు కూడలిగా ఉన్న భద్రాచలం ఏరియా ఆసుపత్రికి ప్రతినిత్య వేలాది మంది వైద్యం కోసం వస్తుంటారని, ఆసుపత్రిలో సరిపడా వైద్యులు లేక పోవడంతో పేదలకు సక్రమంగా వైద్యం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న డాక్టర్లు ప్రైవేట్ ఆసుపత్రులను ఏర్పాటు చేసుకొని, రోగులను తమ ప్రైవేట్ ఆసుపత్రులకు రమ్మని చెబుతున్నారని అన్నారు. ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఓ ప్రైవేట్ నర్సింగ్ హోంను నిర్వహిస్తున్నాడని, మిగతా కొందరు వైద్యులు ప్రైవేట్ క్లినిక్‌లను నడుపుతున్నారని ఆయన విమర్శించారు. ఆసుపత్రిలో దంత వైద్య విభాగం ఉన్నప్పటికి సరైన వైద్య పరికరాలు లేవన్నారు. ప్రభుత్వం భద్రాచలం ఏరియా ఆసుపత్రిపై దృష్టి సారించి, సౌకర్యాలు మెరుగు పరచాలని ఆయన కోరారు. సమావేశంలో సీపీఎం నాయకులు గడ్డం స్వామి, పారెల్లి సంతోష్‌కుమార్, దంగేటి సీతామాలక్ష్మి, నకిరికంటి నాగరాజు, జీవన జ్యోతి, లక్ష్మీకాంత్, భూపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దోమల నిర్మూలన అందరి బాధ్యత


దోమల మందు పిచికారీ చేస్తున్న సిబ్బంది


బూర్గంపహాడ్: దోమలమందు పిచికారీ చేస్తున్న సిబ్బంది

అశ్వారావుపేట రూరల్, జూన్ 18: దోమల నిర్మూలన ప్రజలందరి బాధ్యతగా తీసుకుని పరిసరాల పరిశుభ్రత పాటించాలని వినాయకపురం పీహెచ్‌సీ వైద్యులు రాందాస్‌నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని మలేరియా ప్రభావిత ప్రాంతాలైన రెడ్డిగూడెం, కొత్త రెడ్డిగూడెం గ్రామాల్లో దోమల మందు పిచాకారీ కార్యక్రమాన్ని రాందాస్ నాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వరావు, రాజు, శ్రీనివాస్, కృష్ణవేణి, విజయ్‌రెడ్డి, ఏఎన్ఎం, ఆశలు పాల్గొన్నారు.

#### దోసిళ్లపల్లి గ్రామంలో..

చర్ల, జూన్ 18: చర్ల (కొయ్యూరు) పీహెచ్‌సీ వైద్యసిబ్బంది ఆదివారం మంగళవారం మండలంలోని దోసిళ్లపల్లిలో ఇంటింటికెళ్లి దోమలమందు పిచికారీ చేశారు. వైద్య, ఆరోగ్య సిబ్బంది దోమలమందు పిచికారీ చేసేందుకు వచ్చినప్పుడు ప్రజలు సహకరించాలని చర్ల పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ శ్రీధర్ కోరారు. కార్యక్రమంలో డీపీఎంవో సీహెచ్ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

#### వసతి గృహాల్లో దోమలమందు పిచికారీ

బూర్గంపాడు, జూన్ 18: మండలంలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, కేజీబీవీ, ముస్లిం మైనార్టీ, టీఎస్ ఆర్‌జేసీ హాస్టళ్లలో ముందస్తు చర్యల్లో భాగంగా జ్వరాల తీవ్రతను అరికట్టేందుకు మంగళవారం మోరంపల్లి బంజర పీహెచ్‌సీ వైద్యాధికారి లక్ష్మీసాహితి ఆధ్వర్యంలో దోమలమందు పిచికారీ చేశారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ జీతు, సోమ్లా, హెచ్ఎస్ బీవీవీ రమణమూర్తి, ఏరియా ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

#### దోమల నివారణ చర్యలు

టేకులపల్లి, జూన్ 18: మండలంలో ఉన్న ప్రభుత్వ హాస్టల్స్, గురుకుల పాఠశాలలు, గిరిజన ఆశ్రమ పాఠశాలలు, కస్తూర్బా వసతి గృహం, ఏకలవ్య మోడల్ స్కూల్‌లో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో దోమల నివారణ మందును మంగళవారం పిచికారీ చేశారు. డాక్టర్ దినేష్, సిబ్బంది హరికృష్ణ, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రాంబాబు, రమేష్‌బాబు, హెచ్ఎంలు భద్రయ్య, సంత్, చైతన్యభరత్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

### కొత్త పీవోను నియమించాలి

భద్రాచలం, జూన్ 18: భద్రాచలం ఐటీడీఏకు కొత్త పీవోను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నియమించాలని అఖిల భారత మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు జానకిరామ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఐటీడీఏ కార్యాలయం ఎదుట నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇంచార్జి పీవో కాకుండా పూర్తి స్థాయిలో పీవోను నియమించాలని అన్నారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు.

### గడ్డి మందు స్వాధీనం

భద్రాచలం, జూన్ 18: భద్రాచలం పట్టణంలోని బ్రిడ్జి రోడ్డులో ఓ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న రూ. 2.5లక్షల విలువైన గడ్డిమందును టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. భద్రాచలం ఏఎస్పీ ఆదేశాల మేరకు బ్రిడ్జి సెంటర్‌లో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అనుమానస్పదంగా కనిపించిన వాహనాన్ని తనిఖీ చేయగా 300 లీటర్ల నిషేధిత గడ్డి మందు లభించగా గడ్డి మందును, వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

### తులసమ్మ చెరువును మరమ్మతులు చేపట్టాలి

దుమ్ముగూడెం, జూన్ 18: మండలంలోని నారాయణరావుపేట పంచాయతీ పరిధి పాలూరుపేట గంగారం ప్రాంతంలోని తులసమ్మ చెరువుకు మరమ్మతులు చేయించి ఆయకట్టు పంట పొలాలకు సాగు నీరు అందించాలని సీపీఐ ఎంఎల్ (మాస్‌లైన్) దుమ్ముగూడెం మండల కార్యదర్శి సాయన్న, రైతులు కోరారు. మంగళవారం వారు చెరువును పరిశీలించి మాట్లాడారు. 2013 సంవత్సరానికి ముందు నిర్మించిన ఈ చెరువు కింద 300 ఎకరాలకు పైగా వరి పంట సాగు అవుతుందన్నారు. కట్ట మెయిన్ గేట్ దొంగలు ఎత్తకపోవడం, పొలాల్లోకి నీళ్లు పారే కాలువని పూడిక తీయకపోవడంతో 10 సంవత్సరాలుగా పంట పొలాలకు సాగునీరు అందడం రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం బాధ్యతలు చేపట్టిన ప్రభుత్వం చెరువు పూడిక తీయించాలని, పొలాల్లోకి నీళ్లు వదిలి కాలువ గేటు వెంటనే ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముత్తయ్య, ఈశ్వర్, సాగర్, ప్రసాద్ పాల్గొన్నారు.

### కరపత్రాలు విడుదల

జూలూరుపాడు, జూన్ 18: ఈ నెల 20న భారత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించ తల పెట్టిన కొత్తగూడెం ఏరియా మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో ఐఎఫ్‌టీయూ నాయకులు మంగళవారం కరపత్రాలను విడుదల చేశారు. ఏదులాపురం గోపాలరావు, రాయల సిద్ధు, ధనవంతురావు, రాజు, వెంకటమ్మ, రాము ఉన్నారు.

### ‘రైతునేస్తం’తో రైతులకు అవగాహన

ములకలపల్లి, జూన్ 18: ప్రభుత్వం ‘రైతునేస్తం’ కార్యక్రమం ద్వారా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తుందని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎల్ కృష్ణ అన్నారు. మంగళవారం ములకలపల్లి రైతువేదికలో జరిగిన రైతునేస్తం కార్యక్రమంలో ఆయన రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏడీఏ అబ్జల్‌బేగం, ఏవో కరుణమయి, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి


సీడీపీవో కార్యాలయలో వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

చంద్రుగొండ, జూన్ 18: ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సంక్షేమ పథకాలను అంగన్‌వాడీ కుటుంబాలకు అందజేయాలని అంగన్‌వాడీ టీచర్ల మండల కమిటీ డిమాండ చేసింది. మంగళవారం మండల కమిటీ ఆధ్వర్యంలో సీడీపీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, కార్యాలయ ఇన్‌చార్జి రాజ్యలక్ష్మికి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. విజయ, అనిత, శోభరాణి, సుభాషిణి, రమాదేవి, వాణి, గోపమ్మ, కృష్ణకుమారి, లలిత, భారతి, రమాదేవి పాల్గొన్నారు.

#### అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

జూలూరుపాడు, జూన్ 18: అంగన్‌వాడీల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ అనుబంధ అంగన్‌వాడీ టీచర్ల యూనియన్ ఆధ్వర్యంలో ఐసీడీఎస్ కార్యాలయంలో సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంగన్‌వాడీలకు వర్తించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఏఐటీయూసీ నాయకులు బి.లలిత, రమాదేవి, విజయ ఉన్నారు.

# ముమ్మరంగా భగీరథ మంచినీటి సర్వే


తోగ్గూడెంలో సర్వే నిర్వహిస్తున్న ఎంపీడీవో

పాల్వంచ రూరల్, జూన్ 18: మండలంలో మిషన్ భగీరథ సర్వే ముమ్మరంగా సాగుతుంది. స్వచ్ఛమైన, నాణ్యమైన మంచినీరు ప్రజలకు అందించాలని కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన భగీరథ మంచినీటిపై వివరాలను అధికారులు సర్వే చేస్తున్నారు. నీటి సరఫరా విషయంలో సమస్యలు ఉంటే అధికారులు వెంటనే పరిష్కరిస్తున్నారు. కొత్తగా ఇండ్లు నిర్మించుకున్న వారికి కూడా భగీరథ మంచి నీరు అందేలా చర్యలు తీసుకుంటున్నారు. ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నీలావతి, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు ఇప్పటి వరకు మండలంలోని రంగాపురం, నాగారం కాలనీ, నాగారం, తోగ్గూడెం, సంగం, నారాయణరావుపేట ఎస్సీ కాలనీ తదితర పంచాయతీల్లో దాదాపు ఏడువేల ఇండ్లలో సర్వే నిర్వహించారు. డెబ్బై శాతం సర్వే పూర్తయిందని అధికారులు పేర్కొన్నారు. ఈ నెల 22 వరకు సర్వే పూర్తి చేయనున్నట్టు అధికారులు తెలిపారు.

#### మిషన్ భగీరథ సర్వే..

అశ్వారావుపేట టౌన్, జూన్ 18: గ్రామాల్లో మిషన్ భగీరథ పథకం ద్వారా అందిస్తున్న కుళాయి కనెక్షన్ల సర్వే మండలంలో కొనసాగుతున్నది. మంగళవారం మేజర్‌పంచాయతీలో అధికారులు సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో గజవెల్లి హరికృష్ణ మాట్లాడుతూ.. సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు.

# రెండు బైకులు ఢీ - నలుగురికి గాయాలు

### చికిత్స పొందుతూ ఒకరు మృతి

మణుగూరు టౌన్, జూన్ 18: రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో నలుగురు యువకులకు తీవ్రగాయాలు కాగా ఇద్దరి పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ ఒకరు మృతిచెందిన ఘటన మణుగూరులో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని సమితి సింగారానికి చెందిన దేవళ్ల మహేశ్(19) తన స్నేహితుడు రాహుల్‌తో కలిసి సోమవారం రాత్రి అంబేద్కర్ సెంటర్‌కు వచ్చి ఇంటికి తిరిగి వెళ్తుండగా, సమితిసింగారం శివారు మడకం దేవయ్య తన స్నేహితుడితో బైక్ వస్తూ ఢీకొనడంతో ముఖానికి, కాళ్లకు చేతులకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను ఆటోలో ఎక్కించి 100పడకల ఆస్పత్రికి తరలించగా, ఇద్దరి పరిస్థితి విషమించడంతో భద్రాచలం ఏరియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మహేశ్ మృతి చెందాడు. మృతుడి తండ్రి దేవళ్ల శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు.

## రైతులకు సబ్సిడీ ద్వారా ఎరువులు, విత్తనాలు అందించాలి



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

గుండాల, జూన్ 18: రైతులకు సబ్సిడీ ద్వారా ఎరువులు, విత్తనాలు అందించాలని, నకిలీ విత్తనాలు అమ్మే వ్యాపారస్తులపై పీడీ యాక్ట్ కేసు పెట్టి ఫెర్టిలైజర్ షాపులను సీజ్ చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి తహసీల్దార్ ఇమాన్యూల్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు కోమరం సీతరాములు మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, రెండు లక్షల రుణమాఫీ ఎలాంటి ఆంక్షలు లేకుండా చేయాలని కోరారు. అదేవిధంగా సకాలంలో రైతులకు బ్యాంక్ రుణాలు అందేలా చూడాలని, రైతు భరోసా నిధులు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు బచ్చల సారన్న, నాయకులు గడ్డం లాలయ్య, పెండెకట్ల పెంటయ్య, బానోత్ లాలు, ఈసం సుధాకర్, చింత కోటేశ్, కల్తి ప్రమోద్, పొడుగు జార్జ్ పాల్గొన్నారు.

### డీఎంహెచ్‌వో, డీసీహెచ్‌ఎస్‌పై చర్యలు తీసుకోండి

కొత్తగూడెం టౌన్, జూన్ 18: నిబంధనలకు విరుద్ధంగా బాధ్యతలు చేపట్టి అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జేవీఎల్ శిరీష, జిల్లా కో ఆర్డినేటర్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ గుగులోత్ రవిబాబును బాధ్యతల నుంచి తొలగించి వారిపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. పూర్తి విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సాయి, శివ, మురళి పాల్గొన్నారు.

### గృహజ్యోతి వర్తించని లబ్ధిదారులు మున్సిపాలిటీకి పరుగులు

పాల్వంచ, జూన్ 18: మున్సిపాలిటీ పరిధిలోని ప్రజాపాలన లబ్ధిదారులు మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయానికి తరలివచ్చారు. అన్ని అర్హతలు ఉన్నా.. ఆరు గ్యారెంటీల్లోని గృహజ్యోతి గ్యాస్ కనెక్షన్ల దరఖాస్తులను పట్టుకొని మున్సిపాలిటీ కార్యాలయానికి తరలివచ్చారు. అధికారులు రెండు కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తుల పరిశీలన చేపట్టారు.

### ఈపీ ఆపరేటర్ డ్రైవింగ్ ప్రొఫిషియెన్సీ టెస్టు నిర్వహణ

రామవరం, జూన్ 18: సింగరేణి కొత్తగూడెం ఏరియా ప్రొఫెసర్ జయశంకర్ క్రీడా మైదానంలో మంగళవారం కొత్తగూడెం, మణుగూరు, ఇల్లెందు రీజియన్లలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఈపీ ఆపరేటర్ డ్రైవింగ్ ప్రొఫిషియెన్సీ టెస్టు నిర్వహించడం జరిగింది. ఏరియా జీఎం శాలెంరాజు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. డ్రైవింగ్ ప్రొఫిషియెన్సీ టెస్టు కోసం కొత్తగూడెం, మణుగూరు, ఇల్లెందు మూడు ఏరియాల నుంచి మొత్తం 80 మంది అభ్యర్థులకు 79 మంది హాజరయ్యారు. వీరిలో 38 మంది అభ్యర్థులు ఈ డ్రైవింగ్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. 41 మంది అభ్యర్థులు ఈ డ్రైవింగ్ పరీక్షలు ఉత్తీర్ణత సాధించలేకపోయారు. కార్యక్రమంలో ఏజీఎం రామకృష్ణ, మల్లికార్జున్‌రావు, ఎండీ రజాక్, సాగర్, సత్యనారాయణ, ఎన్.శ్రీనివాస్, కిశోర్, అరవింద్, ఉమర్ పాల్గొన్నారు.

### మహిళలకు ఆరోగ్యంపై అవగాహన

కొత్తగూడెం సింగరేణి, జూన్ 18: కొత్తగూడెం కేసీవోఏ క్లబ్‌లో మంగళవారం ప్రధాన ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉమెన్ హెల్త్ అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సింగరేణి లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ హరిణి సత్యనారాయణ రావు, ఏసీఎంవో విక్టర్ వందనం, డీజీఎం ఐటీ హరిశంకర్, డాక్టర్ ఎదేవి హాజరై మాట్లాడారు. సింగరేణి ప్రధాన ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ మాలతి, సీనియర్ పీవో ఎం.శ్రీనివాస్, లేడీస్ క్లబ్ సెక్రటరీ జానకి పాల్గొన్నారు.

### కార్మికులు ఆరోగ్య నియమాలు పాటించాలి

అశ్వారావుపేట, జూన్ 18: కర్మాగారాలు, ఇతర ప్రదేశాల్లో పని చేస్తున్న కార్మికులు తమ వ్యక్తిగత ఆరోగ్య సూత్రాలను పాటించాలని కెమిలాయిడ్స్ మేనేజర్ వేలూరి సుబ్రహ్మణ్యం అన్నారు. మంగళవారం స్థానిక కెమిలాయిడ్స్, హర్బెక్స్ కర్మాగారాల్లో పని చేస్తున్న కార్మికులకు ఆశ్రమం ఏలూరు హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వేణుగోపాల్, శ్రీనివాసరాజు, రామానుజం, పద్మజశ్రీనివాస్, ఎండీ రాఘవరామ్, డాక్టర్లు అఖిల్, విద్యాసాగర్, పూర్ణసాయినంద్ పాల్గొన్నారు.

### వర్షాకాలంలో ఉత్పత్తికి ఆటంకం కలగొద్దు

#### సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్ అండ్ పా శ్రీనివాస్

ఇల్లెందు రూరల్, జూన్ 18: వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తికి ఆటంకాలు కలుగకుండా చూసుకోవాలని సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్ అండ్ పా ఎన్.వి.కె. శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్‌తో కలిసి జేకే 5 ఉపరితల గనిని పర్యవేక్షించారు. రోజువారి ఉత్పత్తి, రవాణా, ఓబీ బ్లాస్టింగ్, లోడింగ్ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జీఎం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాలను అధిగమించాలని, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలన్నారు. అనంతరం ఏరియా ఆసుపత్రి, వార్డులు, మెడికల్ స్టోర్, జనరల్ మేనేజర్ కార్యాలయాల్లోని విభాగాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం మల్లారపు మల్లయ్య, అధికారులు బొల్లం వెంకటేశ్వర్లు, ఎస్.సుమన్, శివప్రసాద్, సర్వే అధికారులు పాల్గొన్నారు.

### నేడు ముంపు ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటన

పర్ణశాల, జూన్ 18: మండలంలోని గోదావరి వరద ముంపు ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్ బుధవారం పర్యటిస్తారని తహసీల్దార్ చంద్రశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

### కాపర్‌వైర్‌చోరీ

జూలూరుపాడు, జూన్ 18: మండలంలోని పడమట నర్సాపురం, కాకర్ల గ్రామ సమీపంలోని వ్యవసాయ పొలాల్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్‌వైర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. ఈ ఘటనపై విద్యుత్‌శాఖ ఏఈ సతీష్ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పడమట నర్సాపురం, కాకర్ల గ్రామాల్లోని వ్యవసాయ కనెక్షన్ల కోసం పొలాల్లో ఏర్పాటు చేసిన 25 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో కాపర్ వైరును అపహరించినట్లు తెలిపారు. కేసు నమోదు చేస్తామని పోలీసులు పేర్కొన్నారు.

### శ్రీతేజకు ‘కాంస్య’పతకం

భద్రాచలం/కరకగూడెం, జూన్18: జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలో భద్రాచలం గిరిజన గురుకులంలో హెచ్‌ఈసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న టీ శ్రీ తేజ సత్తా చాటి కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బిలాస్‌పూర్‌లో 19వ నేషనల్ యూత్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీలు ఈ నెల 15,16,17 తేదీల్లో జరిగాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం మారుమూల గ్రామం కొత్తగూడేనికి చెందిన తోలెం వెంకటేశ్వర్లు–మల్లేశ్వరి దంపతుల కుమార్తె తోలెం శ్రీతేజ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటడం విశేషం. తమ కళాశాలకు చెందిన శ్రీతేజ జాతీయ స్థాయిలో రాణించడం పట్ల గిరిజన గురుకులాల సెక్రటరీ కే సీతా మహాలక్ష్మి, గిరిజన గురుకుల ప్రాంతీయ సమన్వయాధికారి తుమికి వెంకటేశ్వరరాజు, కళాశాల ప్రిన్సిపాల్ మెండెం దేవదాస్, ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

### డ్రైనేజీ నిర్మాణ జాప్యంపై గ్రామస్తుల నిరసన

చంద్రుగొండ, జూన్ 18: రెండు నెలల క్రింత డ్రైనేజీ నిర్మాణం చేపడతామని తవ్విన గోతులతో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు మంగళవారం నిరసన తెలిపారు. మండలంలోని గుర్రంగూడెం గ్రామంలో మండల పరిషత్ నిధులు రూ.3లక్షల అంచనా వ్యయంతో డ్రైనేజీ నిర్మాణానికి రెండు నెలల క్రింతం గోతులు (కాలువ) తవ్వారు. రెండు నెలలు గడుస్తున్నా.. పనులు ప్రారంభం కాకపోవడంతో వృద్దులు, చిన్నారులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నుంచి స్పందన రాకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని గ్రామస్తులు నాగేశ్వరరావు, భద్య, తులశమ్మ, సీతమ్మ, రామిరెడ్డి, వెంకటేశ్వరరావు హెచ్చరించారు.

### అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలి

బూర్గంపాడు, జూన్ 18: బూర్గంపాడులో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లేకపోవడంతో ఫంక్షన్లు చేసుకోవడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కమ్యూనీటి హాల్ ఏర్పాటు చేయాలని ఏబీఆర్ యూత్ నాయకులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఏబీఆర్ యూత్ నాయకులు కలెక్టరేట్‌లో కలెక్టర్ జితేష్ వీ పాటిల్‌ను కలిసి కమ్యూనీటి హాల్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు.